


అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన



అగ్నిమాపక సిబ్బంది ప్రదర్శన

ప్రజాశక్తి - అమలాపురం

ఏపి రాష్ట్ర విపత్తు స్పందన అగ్నిమాపక సేవల శాఖ వారి ఆధ్వర్యంలో స్థానిక కామనగరువు ఆదిత్య స్కూల్ నందు ప్రిన్సిపల్ రామప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ సుధ అధ్యక్షతన అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించారు. దీనిలో భాగంగా గురు వారం అమలాపురం స్టేషన్ ఫైర్ ఆఫీసర్ కెవి.మురళీ కొండబాబు అగ్నిప్రమాదాల నివారణ గురించి విద్యార్థులకు అగ్ని ప్రమాదాల నుంచి సురక్షితంగా ఎలా బయటపడాలో పాఠశాల సిబ్బందికి వివరించారు. కార్యక్రమంలో అమలాపురం ఎల్ఎఫ్ ఎం.బలరాం, డి.నూకరాజు, ఆర్. క్రాంతికుమార్, అగ్నిమాపక, ఆదిత్య స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

భూములు తీసుకుని నిలువునా ముంచేశారు

- ఒఎన్‌జిసి ప్రజాభిప్రాయ సేకరణలో రైతులు
- రైతులకు పూర్తిగా న్యాయం చేయాలి: ఎంఎల్ఎ బండారు

ప్రజాశక్తి - ఆలమూరు

పంట భూములను లీజుకు తీసుకుని కోట్లాది రూపాయల విలువైన సహజ వాయువు నిక్షేపాలను తీసుకెళ్లి, తమను మాత్రం నిలువునా ముంచేశారని ఒఎన్‌జిసి ప్రజాభిప్రాయ సేకరణలో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్తూరు సెంటర్లో ఒఎన్‌జిసి, కాలుష్య నియంత్రణ బోర్డు ఆధ్వర్యంలో గురువారం ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. జెసి నిషాంతి, రామచంద్రపురం ఆర్‌డిఒ అఖిల సమక్షంలో ఒఎన్‌జిసి అధికారుల ఎదుట రైతులు నిరసన తెలిపారు. రైతుల తరపున పెదపళ్లకు చెందిన సలాది నాగేశ్వరరావు మాట్లాడారు. ఒకసారి భూములు లీజుకు తీసుకున్న తరువాత, బయట లీజు ధరలు పెరిగినా ఒఎన్‌జిసి మాత్రం పాత లీజునే చెల్లిస్తుందన్నారు. ఒఎన్‌జిసి లీజుకు తీసుకోవడం వల్ల అవసరానికి భూములను అమ్ముకోవాలన్నా, తనఖా పెట్టుకోవడానికి కూడా ఉండట్లేదన్నారు. బ్యాంకులు సైతం రుణాలు ఇవ్వడం లేదన్నారు. భూములకు సంబంధించి ఏదైనా అంశాన్ని నివేదించుకుందామనుకుంటే ఒఎన్‌జిసి అధికారులు స్థానికంగా అందుబాటులో ఉండట్లేదన్నారు. రాజమహేంద్రవరం వెళితే అక్కడ సైతం అందుబాటులోకి రావట్లేదన్నారు. ఒక అధికారిని కలిస్తే పైఅధికారి వద్దకు వెళ్లాలంటూ తిప్పుతున్నారన్నారు. స్వయంగా తన కుటుంబ సభ్యులకు సైతం ఈ పరిణామం ఎదురైందన్నారు. ఒఎన్‌జిసి అధికారులు లీజులకు ఇచ్చిన భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం ఇచ్చి భూములను కొనుగోలు చేయాలన్నారు. ఒఎన్‌జిసి కార్యకలాపాల అనంతరం తమ భూములు సాగుకు పనిచేయట్లేదన్నారు. భూములిచ్చిన చిన్న, సన్నకారు రైతుల స్థితి అగమ్యగోచరంగా ఉందన్నారు. అనంతరం రైతులు జెసి, ఒఎన్‌జిసి అధికారులకు వినతిపత్రం అందించారు.

కార్యకలాపాలు నిర్వహించే ప్రాంతాలను అభివృద్ధి చేయాలి

ఒఎన్‌జిసి ద్వారా స్థానిక ప్రాంతాల అభివద్ధిని చేసుకోవడం మా హక్కు అని, తప్పక చేసి తీరాలని కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు డిమాండ్ చేశారు. మండలంలోని కొత్తూరు ఎస్జైఆర్ ఫంక్షన్ హాల్ వద్ద ఒఎన్‌జిసి కార్యకలాపాలపై ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో జరిగిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో జెసి నిశాంతికి రైతులు ప్రజల అభిప్రాయ సేకరణను గురువారం వినతుల రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.8,110 కోట్ల ప్రాజెక్టుకు సంబంధించి ఒఎన్‌జిసి సంస్థ కార్యకలాపాలు నిర్వహించడానికి చేస్తున్న ప్రజాభిప్రాయ సేకరణలో అభిప్రాయాలను సేకరించి వాటిని తప్పకుండా పరిశీలించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సంస్థ కార్యకలాపాల విలువను బట్టి స్థానిక ప్రాంతాల అభివృద్ధికి ఇవ్వాల్సిన వాటా హక్కును ఇవ్వాల్సిందేనని ఎంఎల్ఎ స్పష్టం చేశారు. అలాగే స్థానిక ప్రజాప్రతినిధులు గ్రామాల అభివృద్ధి కోసం కోరిన మేరకు నిధులను మంజూరు చేయాలన్నారు. అలాగే సంస్థ పనులు ప్రారంభించడానికి రైతుల నుంచి భూములు లీజుకు తీసుకుంటున్నారని పని పూర్తయ్యాక రైతులను సంస్థ పట్టించుకోవడం లేదన్నారు. మరలా ఆ భూములు రైతులకు ఉపయోగకరంగా ఉండటం లేదని దాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులకు పూర్తి న్యాయం చేయాలని ఒఎన్‌జిసి అధికారులను కోరారు. గ్రామాల్లో రోడ్ల, వంతెనల నిర్మాణానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం కొత్తపేట నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు రూ.84.96 కోట్ల నిధులు మంజూరు చేయాలని ఒఎన్‌జిసి అధికారులకు ఎంఎల్ఎ సత్యానందరావు వినతి పత్రాన్ని అందించారు. కార్యక్రమ ంలో కూటమి నాయకులు సంగీత సుభాష్ సలాది నాగేశ్వరరావు, వైట్ల శేష బాబు, తోట వెంకటేశ్వర్లు, గారపాటి శ్రీనివాసరావు, రైతులు పాల్గొన్నారు.



జెసి నిషాంతి సమక్షంలో ఆవేదన తెలుపుతున్న టిడిపి నేత నాగేశ్వరరావు



సమీక్ష హాజరైన అధికారులు, నాయకులు, రైతులు



జెసి నిషాంతికి వినతిపత్రం అందజేస్తున్న ఎంఎల్ఎ సత్యానందరావు

ప్రజా శ్రేయస్సుకు ఒఎన్‌జిసి కట్టుబడి పనిచేయాలి: జెసి

పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ సదస్సు ద్వారా వచ్చిన ప్రజల వినతులను దృష్టిలో ఉంచుకుని ఒఎన్‌జిసి అందుకు తగినట్లుగా అభివద్ధి చేయాలని జెసి టి.నిషాంతి అన్నారు. ఒఎన్‌జిసి కార్యకలాపాలపై ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో జరిగిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో ఆమె, రామచంద్రపురం ఆర్‌డిఒ అఖిలతో కలిసి గురువారం బాధితుల నుంచి వచ్చిన వినతులను స్వీకరించారు. జెసి మాట్లాడుతూ రూ.8,110 కోట్ల ప్రాజెక్టుకు సంబంధించి ఒఎన్‌జిసి సంస్థ కార్యకలాపాలు జిల్లాలో 6 పిఎంఎల్ బ్లాకులలోని 127 బావుల నుంచి ఆన్ షోర్ అభివృద్ధిలో భాగంగా చమురు, గ్యాస్ ఉత్పత్తి ప్రతిపాదన నిమిత్తం ప్రజాభిప్రాయ సేకరణ సదస్సు నిర్వహించారన్నారు. సేకరించిన వాటిని తప్పకుండా పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఒఎన్‌జిసి అధికారులను ఆదేశించారు. అలాగే స్థానిక ప్రజాప్రతినిధులు గ్రామాల అభివృద్ధి కోసం కోరిన మేరకు నిధులను మంజూరు చేయించేందుకు కృషి చేస్తానన్నారు. రైతుల ఆవేదనను దష్టిలో ఉంచుకొని ఒఎన్‌జి అధికారులు కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఒఎన్‌జిసి హెడ్ హెచ్ఎస్ఇ కెవివి.రాజు, మండపేట ఒఎన్‌జిసి బేసిన్ జిఎం వైఎన్.రావు, ప్రొడక్షన్ జిఎం ఎల్ఆర్‌బి.నాయక్, డి.కిషోర్, పిసిబి ఎస్ఇ నాగిరెడ్డి, ఇఇ శంకర్రావు, కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

మే 1 నుంచి ఇసుక తవ్వకాలు



మాట్లాడుతున్న కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లాలో ఐదు సెమీ మెకానైజ్డ్ ఇసుక రీచులను మే ఒకటో తేదీ నుంచి ఇసుక తవ్వకాల నిర్వహించేలా చర్యలు తీసుకోవాలనికలెక్టర్ మహేష్ కుమార్ జిల్లా ఇసుక కమిటీ సభ్యులకు సూచించారు. గురువారం జిల్లా ఇసుక కమిటీ సమావేశం కలెక్టర్, ఇసుక కమిటీ అధ్యక్షులు ఆర్ మహేష్ కుమార్ అధ్యక్షతన స్థానిక కలెక్టరేట్ నందు నిర్వ హించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గోపాలపురం జొన్నాడ అమలాపురం రావుల పాడులలో నూత నంగా ఇసుక స్టాక్ డిపోలు గుర్తించి ఆమోదించినట్లు తెలిపారు. టెండర్ అమలు కమిటీ ఉచిత ఇసుక పాలసీ నిబంధన లకు అనుగుణంగా నిర్వహిం చాలని ఈ కమిటీలో డిఆర్ఓ సభ్యులుగా ఉంటార న్నారు త్వరలో ఈ ఐదు సెమీ మెకానైజ్డ్ రీచులకు నోటి ఫికేషన్ జారీ చేసి టెండర్లు పిలిచి రానున్న మే ఒకటో తేదీ నుంచి ఇసుక తవ్వకాలు నిర్వ హించి స్టాక్ యార్డు లకు తరలించేందుకు సన్నద్ధం కావాలన్నారు. జిల్లాలో పాత వంతెనలు భద్రత దృష్ట్యా అంతర్గత రహదారులు వెంబడి 20 మెట్రిక్ టన్ను లకు మించిన ఇసుక లోడుతో ప్రయాణించే లారీలు యాజమాన్యాలపై కేసులు బనాయించాలని జిల్లా రవాణా అధికారిని ఆదేశించారు. నూతనంగా ఎంపిక చేసిన ఐదు సెమీ మెకానైజ్డ్ ఇసుక రీచ్ లకు సంబంధించి అప్రోచ్ రోడ్లు స్టాక్ యార్డుల మార్గాలను బలోపేతం చే యాల న్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా భూగర్భ గనుల శాఖ ఎడి ఎల్.వంశీధర్ రెడ్డి, ఆర్‌డిఒలు తదితరులు పాల్గొన్నారు.

సిహెచ్ఒల హక్కుల పరిరక్షణకు డిమాండ్

ప్రజాశక్తి - ఆలమూరు

ఆయుష్మాన్ భారత్ మందిరాల్లో వైద్య ఆరోగ్య సేవలు అందిస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ (సిహెచ్ఒ)ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పెదపళ్ల, చొప్పెల్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద గురువారం సిహెచ్ఓలు శాంతియుత నిరసనను తెలియ జేశారు. దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర యూనియన్ ఆదేశాల మేరకు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద తమ నిరసనలను తెలుపుతూ ఆందోళన చేపట్టామ న్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 10,031మంది, జిల్లాలో 432 మంది ఆయుష్మాన్ భారత్ మందిరాల్లో వైద్య ఆరోగ్య సేవలు అందిస్తున్నార న్నారు. ఆయుష్మాన్ భారత్ నిబంధనల ప్రకారం సిహెచ్ఓలను సత్వరమే రెగ్యులర్ ఉద్యోగులుగా క్రమబద్ధీకరిం చాలన్నారు. పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని, గతంలో ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా 23 శాతం జీవన భృతి కల్పించాలని, బదిలీలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. తమ న్యాయ బద్ధమైన డిమాండ్లపై ప్రభుత్వం సత్వరం స్పందించకుంటే భవిష్యత్తులో తమ ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు కె.శ్రీకాంత్, డి.సాయికిషోర్‌లకు అందజేశారు.

ఈదరపల్లి బ్రిడ్జి వద్ద ఆక్రమణల తొలగింపు

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

జిల్లా కేంద్రం అమలాపురం లో స్థానిక ఈదరపల్లి బ్రిడ్జి వద్ద ప్రభుత్వ అధికారులు గురువారం ఆక్రమణల తొలగింపు చేపట్టారు. అమలాపురం తహశీల్దార్ పి.అశోక్ ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నడుమ డిఎస్‌పి ప్రసాద్ పర్యవేక్షణలో ఈ ఆక్రమణల తొలగింపు చర్య కొనసాగుతోంది. అమలాపురం కేంద్రంగా నూతన జిల్లా ఏర్పడిన నాటినుండి పట్టణంలో ట్రాఫిక్ సమస్య విపరీతంగా పెరిగిపోయింది. ట్రాఫిక్ సమస్య అధికమవడంతో ఈదరపల్లి, నల్ల వంతెన ఎర్ర వంతెన ల వద్ద మరో మూడు బ్రిడ్జి లను నూతనంగా నిర్మించాలని ప్రభుత్వం ఇటీవల నిర్ణయం తీసుకుంది. ఈనేపథ్యంలో మొదటిగా ఈదరపల్లి వంతెన వద్ద నూతన బ్రిడ్జి నిర్మాణ పనులు చేపడుతున్నట్లు స్థానిక ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు ఇటీవల మీడియాకు వెల్లడించారు. దీనిలో భాగంగా బ్రిడ్జికు ఇరువైపులా 50 అడుగుల దూరంలోని ఆక్రమణలు గుర్తించి తొలగింపు పనులు చేపట్టారు. ఆక్రమణల తొలగింపు పూర్తయిన అనంతరం ఎంఎల్ఎ ఆనందరావు నూతన బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు.

20న మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి - రామచంద్రపురం

పట్టణంలోని విఎస్ఎం ఇంజినీరింగ్ కళాశాలలో ఈ నెల 20న ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశామని మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైద్య శిబిరంలో ప్రముఖ కార్పొరేట్ ఆసుపత్రుల నుంచి వైద్యులు పాల్గొని ఉచిత వైద్య సేవలు, మందులు అందిస్తారని తెలిపారు. ఏప్రిల్ 20 న ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తా రన్నారు.



బాధితుడికి సాయం అందజేస్తున్న రమణారావు

కిడ్నీ బాధితునికి గుడ్‌సీడ్ ఫౌండేషన్ సాయం

ప్రజాశక్తి - అమలాపురం


అల్లవరం మండలం దేవగుప్తం, అరవచెరువు గ్రామానికి చెందిన పోతుమూడి ప్రేమ్ చంద్‌కు రెండు కిడ్నీలు పాడై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.విషయం తెలుసు కున్న గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు అమలాపురంలో రూ.50 వేలు చెక్కునుకిడ్నీ బాధితుడు ప్రేమ్ చంద్ గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సాధనాల శ్రీను, నేలపూడి సుగంధ కుమార్, కంచర్ల జాన్సన్, రొక్కాల బాబ్జీ, పోతుమూడి అభి, పందిరి సుబ్బరాజు, నేరేడుమిల్లి శ్రీనివాసరావు, దాకారపు బాలాజీ, నాగాబత్తుల రాంబాబు, కటికిదల రెడ్డి, గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

పౌష్టికాహార పక్షోత్సవాలు

ప్రజాశక్తి - రావులపాలెం

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గురు వారం మండలంలో ఘనంగా నిర్వహించారు. కొత్తపేట సిడిపిఒ ఎ.గజలక్ష్మి ఆదేశాలు మేరకు మండలపరిధి ఊబలంక లో ఐసిడి ఎస్ సూపర్ వైజర్ హిమశ్రీ, పొడగట్లపల్లిలో నాగసత్యవేణి అంగన్‌వాడీ సెంటర్‌లో పౌష్టికాహార పక్షోత్సవం కార్యక్రమం నిర్వహిం చారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



గురుకులంలో సమస్యలు పరిష్కరించాలి




గురుకుల పాఠశాలలో పరిస్థితులను పరిశీలించిన సిపిఎం, కెవిపిఎస్ బృందం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

సమస్యలకు నిలయంగా మారిన గురుకుల పాఠశాలపై అధికారులు దృష్టి సారించి తక్షణమే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి దుర్గాప్రసాద్ డిమాండ్ చేశారు. మండలంలోని ఠానేలంక పంచాయతీ పరిధిలోని గురుకుల పాఠశాలను గురువారం సిపిఎం, కెవిపిఎస్ నాయకులు సందర్శించారు. పాఠశాలలోని పరిస్థితులను ఈ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ గత నాలుగు రోజుల నుండి మోటర్ పని చేయకపోవడంతో విద్యార్థినిలకు వాటర్ లేదని, డైనింగ్ హాల్లో ఫ్యాన్లు తిరగడం లేదని గుర్తించారు. ఒక పక్క వేసవి ఎండలు తీవ్రత పెరుగుతుంటే నీరు లేక పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని, స్పేర్ మోటారు లేకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. పిల్లలు డైనింగ్ హాల్లో భోజనం చేసి సుమారు 100 మీటర్ల దూరం లో ఉన్న హ్యాండ్ పంపు వద్ద కు వెళ్లి ప్లేటు, హ్యాండ్ వాష్ చేసుకునే దుర్భర పరిస్థితి ఏర్పడిందన్నారు. స్థానిక ఎంఎల్ఎ దృష్టికి సమస్యలు తీసుకువెళ్లినా పరిష్కారానికి నోచుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అంతే కాకుండా పాఠశాల ప్రాంతమంతా గడ్డి, పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగిపోవడం వలన ఎలుకలు, పాములు పెరిగిపోయాయన్నారు. రాత్రి సమయంలో విద్యార్థులను ఎలకలు కరుస్తున్నాయన్నారు. ఇప్పటికీ 21 మంది ఎలకల బారిన పడ్డారని విద్యార్థులు తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. సిబ్బందికి గత మూడు నెలల నుండి జీతం ఇవ్వకపోవడంతో సిబ్బంది కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే గత మూడు నిలలు నుండీ వంట గ్యాస్, అరటిపళ్ళు కాయగూరల బిల్లులు చెల్లించడం లేదని, గ్యాస్ అయితే బతిమాలి వేయించుకున్నాం అని ప్రిన్సిపల్ మా బృందం దృష్టికి తీసుకువచ్చారన్నారు. పాఠశాలలో విద్యార్థులు అంతా కార్మిక, కర్షక, పేద వర్గాలకు చెందిన వారన్నారు. విరిపై పాలకులు, అధికారుల నిర్లక్ష్యం తగదని దీనిని సిపిఎం ఖండిస్తుందన్నారు. తక్షణమే స్పేర్ మోటారు అందు బాటులో తీసుకురావాలని, సిబ్బందికి జీతాలు ఇప్పించాలని, గ్యాస్ బిల్లు, కాయగూరల బిల్లులు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ బృందంలో సిపిఎం మండల నాయకులు పాము బాలయ్య, దొమ్మేటి వీర రాఘవులు, కెవిపిఎస్ నాయకులు యలమంచిలి బాలరాజు, ఉండ్రాజ వరపు ప్రసాదు, రేవు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో ఆర్‌డిఒ తనిఖీ

గురుకుల పాఠశాల విద్యార్థినిల సంరక్షణకు పక్కా చర్యలు తీసుకోవాలని అమలాపురం ఆర్‌డిఒ కె. మాధవి ఆదేశించారు. మండలంలోని ఠానేలంకపంచాయతీ పరిధిలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో బుధవారం రాత్రి ర్యాట్ బైట్‌కు గురైన నలుగురు విద్యార్థినిలను గురువారం స్వయంగా సందర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రిన్సిపల్ గంగాభవాని వారి ఆరోగ్య పరిస్థితిని వివరిస్తూ బైట్‌కు గురైన వారిని స్థానిక కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించామని, వైద్యులు ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఎఆర్‌వి వాక్సిన్ ఇచ్చారన్నారు. అనంతరం విద్యార్థినిల డార్మెటరీ రూములను ఆర్‌డిఒ సందర్శించి, అక్కడి పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు. అపరిశుభ్ర పరిస్థితులను గుర్తించి, శానిటేషన్ సక్రమంగా లేక పోవడంతో పాటు మెస్ డోర్స్ కి దోమ తెరలు లేకపోవడం, ఫ్యాన్లు సక్రమంగా పని చేయకపోవడంతో పాటు బాత్ రూంలు క్లీన్ చేయకపోవడాన్ని గుర్తించి, తక్షణమే మరమ్మతులు చేయాలని ఆదేశించారు. అలాగే ఇటీవల పాఠశాలలో పాడైనా కూరలను వంటకు వినియోగిస్తున్నారని వచ్చిన ఆరోపణల నేపథ్యంలో వంట శాలను పరిశీలించారు.స్టోర్ రూంలో నిల్వ చేసిన సామగ్రిని పరిశీలించి పాడైనా చింతపండు ను పడేయాలని ఆదేశించారు. ప్రిన్సిపల్ పర్యవేక్షణ లోపం కారణం గానే సమస్యలు ఉత్పనం అయ్యాయని గుర్తించి, మళ్ళీ ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వంటలు చేసే సిబ్బంది నిర్లక్ష్య వైఖరి వీడి సమయ పాలన కచ్చితంగా పాటించేలా పర్యవేక్షణను ఉండాలని సూచించారు. నివేదికను రూపొందించి కలెక్టర్‌కు సమర్పిస్తామని పేర్కొన్నారు. ఆర్‌డిఒ వెంట తహశీల్దార్ సుబ్బలక్ష్మి, ఎంపిడిఒ శ్రీ వెంకటా చార్య, నగర పంచాయతీ కమీషనర్ రవి వర్మ, నగర పంచాయతీ ఎఇ పివి.సుధాకం పాల్గొన్నారు.



సిఎం చంద్రబాబుతో చిట్టూరి శ్రీనివాస్

అంబాజీపేట ఎంఎంసి చైర్మన్‌గా చిట్టూరి

ప్రజాశక్తి - అంబాజీపేట

అంబాజీపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా అయినవిల్లి మండలంలో అయినవిల్లి లంకకు చెందిన చిట్టూరి శ్రీనివాస్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. పి.గన్న వరం నియోజకవర్గంలో రెండు ఎఎంసిలు ఉండగా నగరం నగరం ఎఎమ్ సిలు ఉండగా నగరం ఎస్‌సి (మహిళ)కు రిజర్వ్ కాగా కూటమి ఒప్పందంలో భాగంగా జనసేనకు కేటాయించారు. అంబాజీపేట జనరల్ రిజర్వ్ కావడంతో టిడిపికి చెందిన సీనియర్ నాయకులు, మండల టిడిపి అధ్యక్షులు చిట్టూరి శ్రీనివాస్‌ను ఎంపిక చేశారు. ఆయన ఆవిర్భావం నుంచి అయినవిల్లి గ్రామశాఖ అధ్యక్షునిగా, మండల పార్టీ ఉపాధ్యక్షుడిగా, అయినవిల్లి లంక ఉపసర్పంచ్‌గా, సేవలు అందించడమే కాకుండా 2015 నుంచి మండల శాఖ అధ్యక్షునిగా కొనసాగుతు న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రజలకు చేవ చేయడమే కాకుండా సొంత ఖర్చులతో సేవలందిస్తున్నానన్నారు. పార్టీకి నిస్వార్థంగా చేసిన సేవలు గుర్తించి అధిస్టానం తనను ఎంపిక చేయడం పట్ల సిఎం చంద్రబాబు, డిప్యూటీ సియం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, పి.గన్నవరం ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ, ఎంపీ జి.హరీష్ బాలయోగి, జిల్లా అధ్యక్షులు రెడ్డి అనంతకుమారి సుబ్రహ్మణ్యంలకు కృతజ్ఞతలు తెలిపారు. తనను వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్‌గా నియమించడంతో రైతులకు సేవలందించడమే కాకుండా మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఎఎంసి ఛైర్మన్ గా రైతులకు చుట్టూరి తో న్యాయం జరుగుతుందని రైతులు, కూటమి నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

చిట్టూరికి పలువురి అభినందన

అయినవిల్లి: అంబాజీపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గా ఎంపికయిన చిట్టూరి శ్రీనివాస్ కు నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షుడు బడుగు భాస్కర్ జోగేష్ తదితరులు అభినందనలు తెలిపారు. అయినవిల్లి లంకలో గల గురువారం ఆయన స్వగృహం వద్ద చిట్టూరిని పూలమాలలు, దుశ్శాలువాతోనూ సత్కరించారు. కార్యక్రమంలో మేడిశెట్టి వెంకటేశ్వరరావు, గ్రామ శాఖ అధ్యక్షుడు చింతా వనుములు రావు, ప్రధాన కార్యదర్శి బడుగు వెంకటేష్, ఐ టిడిపి అధ్యక్షుడు మోత. వెంకటేష్, నిల్లా సూరిబాబు, పరమట నాని,బడుగు దొరబాబు, మేడి శెట్టి మూర్తి పాల్గొన్నారు.

న్యాయమూర్తి నరేష్‌కు ఘన సన్మానం



న్యాయమూర్తి నరేష్ సన్మానిస్తున్న బార్ అసోసియేషన్

ప్రజాశక్తి - అమలాపురం

అమలాపురంలో మూడేళ్లుగా పనిచేస్తున్న జిల్లా రెండవ అదనపు న్యాయ మూర్తి వి.నరేష్ నేడు అనకాపల్లి అడిషనల్ కోర్టుకు బదిలీపై వెళుతున్నారు. ఈ సందర్భంగా గురువారం అమలాపురం బార్ అసోసియేషన్ సభ్యులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఆయనను గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అమలాపురం బార్ అసోసియేషన్ సమావేశపు మందిరంలో ప్రెసిడెంట్ వీరిన సాయి, జనరల్ సెక్రటరీ నందిక శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పలువురు న్యాయమూర్తులు, న్యాయవాదులు నరేష్ చేసిన సేవలపై కొనియాడారు. అనంతరం జిల్లా రెండవ అదనపు న్యాయ మూర్తి వి.నరేష్ మాట్లాడుతూ గత మూడేళ్లుగా అమలాపురంలో పాత కేసులు 75 శాతం పరిష్కరించడానికి భార్ అసోసియేషన్ సభ్యుల సహాయ సహకారాలు మరువలేనివని అన్నారు. అమలాపురంలో పని చేయడానికి జ్యుడీషియల్ అధికారులు రావాలని ఇక్కడ వారికి లాంగ్ టర్మ్ ట్రైనింగ్ పొందే అనుభవం వస్తుందన్నారు. కోనసీమలో అభిమానానికి హద్దులు లేవని ఈరోజు బార్ అసోసియేషన్ సభ్యులు నాపై చూపిన అభిమానమే ఇందుకు ఉదాహరణ అన్నారు. అనంతరం ప్రెసిడెంట్ వీరిని సాయి మాట్లాడుతూ న్యాయమూర్తి నరేష్ మూడు సంవత్సరాల పాటు అమలాపురంలో బార్ అసోసియేషన్ కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బార్ అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. ఈ సందర్భంగా ఆయనకు బార్ అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. కోర్టు ప్రాంగణంలో కోర్టు గుమస్తాలకు ప్రత్యేక భవనం నిర్మించడానికి ఆయన కృషే కారణమని అన్నారు. ఈ కార్యక్రమం ఇంత విజయవంతం కావడానికి అమలాపురం సీనియర్ న్యాయవాదులు నల్లా ప్రభాకర్, డి.బి.లోక్, ఎవిఎస్.ప్రసాద్, నందెపు చిన్న వెంకటేశ్వరరావు, సిహెచ్..పట్టాభి రామారావు, మహమ్మద్ అజామ్, సిహెచ్.అజయ్ కుమార్ లేనన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు హిమబిందు, ముమ్మిడివరం మెజిస్ట్రేట్ మహమ్మద్ రహమ్తుల్లా, స్పెషల్ మెజిస్ట్రేట్ పివి.ప్రసాదరావు, రాజమహేంద్రవరం బార్ సెక్రెటరీ రమేష్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

నెలాఖరు వరకూ సాగు నీరు ఇవ్వాలి

ప్రజాశక్తి -ఉప్పలగుప్తం

చల్లపల్లి పంట కాలువ ద్వారా ఈ నెలాఖరు వరకూ పంట కాలువకు సాగునీరు అందించాలని రైతులు, గ్రామస్తులు అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం చల్లపల్లి ప్రధాన పంట కాలువను ఆనుకుని ఉన్న గోపవరం, సరిపల్లి, చల్లపల్లి, ఎస్.యానాం రైతులు గ్రామస్తులు కలెక్టర్ మహేష్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి బిఎల్ఎన్ రాజకుమారి, మానవ హక్కుల అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. వంతుల వారి విధానంలో ఈనెల 10 వరకు రైతుల ప్రయోజనార్థం చల్లపల్లి పంట కాలువకు నీరు అందించామని అధికారులు చెప్పారని తెలిపారు. వంట కాలువకు సమృద్ధిగా నీరు ఇచ్చిన సమయంలో ఎగువనున్న సవరప్పాలేనికి చెందిన ఒకరిద్దరు రైతులు తమ వరి పంట పొలాల్లో నీరు ఎక్కువ అయిపోయిందని అధికారులకు ఫిర్యాదు చేశారన్నారు. దీంతో అధికారులు పంట కాలువ దిగువనున్న తమ గ్రామాలకు నీరు రాకుండా చల్లపల్లి సర్ఫ్ లెస్ వైరు ద్వారా విలువైన నీటిని మురుగు కాలువలోకి వదిలి వేయడం జరిగిందన్నారు. వేసవిరీత్యా తాగునీటి చెరువులకు పంచాయతీ చెరువులకు, పశువులు తాగేందుకు సుమారు తొమ్మిది వేల ఎకరాల్లో సాగు చేస్తున్న చేపల చెరువులకు చల్లపల్లి పంట కాలువ ద్వారా వచ్చే నీరు చాలా అవసరమన్నారు. ప్రస్తుతం తాము పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని పంట కాలువ మూసివేత ఈ నెలాఖరు వరకు పొడిగించాలని ఆ వినతి పత్రంలో కోరారు.వినతి పత్రం అందించిన వారిలో సర్పంచ్ లు ఇసుక పట్ల జయమణి, జోగి రాజేశ్వరి, నీటి సంఘం డిసి ఛైర్మన్ దంగేటి చిట్టిబాబు, నీటి సంఘం ఉపాధ్యక్షులు సుంకర రాంబాబు, పోలిశెట్టి ఉమామహేశ్వరరావు, రైతులు పోలిశెట్టి శివాజీ, ఇసుకపట్ల రఘుబాబు, జోగి రాజా, యరగర్త వెంకటేశ్వరరావు, దంగేటి బాబులు, చవటపల్లి అప్పారావు, అయితాబత్తుల రాజశేఖర్, నిమ్మకాయల లక్ష్మణ పేరయ్య నాయుడు, పినిశెట్టి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



జిల్లా రెవెన్యూ అధికారి రాజకుమారికి వినతి పత్రం అందజేస్తున్న రైతులు

కూలిన విద్యుత్ టవర్ పరిశీలన



టవర్ పునర్నిర్మాణ పనులు పరిశీలిస్తున్న ఎంపీ,మంత్రి

ప్రజాశక్తి - రామచంద్రపురం

రామచంద్రపురం నుంచి కొత్తపేట, ముమ్మిడివరం లకు విద్యుత్ సరఫరా చేసే 132 కెవి టవర్ ఈదురు గాలులకు రెండు రోజుల క్రితం కూలిపోయి ంది. ఈ మేరకు గురువారం విద్యుత్ టవర్ పునర్నిర్మాణ పనులను మంత్రి వాసంశెట్టి సుభాష్, అమలాపురం ఎంపీ హరీష్ మాధుర్, ముమ్మిడివరం ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు పరిశీలించారు. రెండు రోజుల క్రితం భారీగా వీచిన గాలులకు వర్షాలకు కె.గంగవరం మండలం సుందరపల్లి – కొత్తకోట గ్రామాల మధ్య ఉన్న ఈ 132 కెవి టవర్ కూలిపోయి విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఈ నేపథ్యంలో మంత్రి సుభాష్ ప్రజా ప్రతినిధులు, ట్రాన్స్‌కో డిస్కం అధికారులతో కలిసి వెళ్లి పొలాల్లో జరుగుతున్న టవర్ పునర్నిర్మాణ పనులను పర్యవేక్షించారు. విద్యుత్ పునర్నిర్మాణ పనులు గురువారం సాయంత్రం కల్లా పూర్తి చేసి విద్యుత్ సరఫరా పూర్తిస్థాయిలో అందించాలని మంత్రి సుభాష్ ఆయా శాఖల అధికారులును ఆదేశించారు. ఈ కార్యక్రమం రామచంద్రపురం ఆర్‌డిఒ అఖిలప్రియ, ట్రాన్స్కో సిఇ శ్యాంప్రసాద్, ఎస్ఇ గురు బాబు, ఈ.శ్రీధర్ రెడ్డి, ఎడి జివివి.సత్యనారాయణ, ఎఇఒ వెంకటేశ్వరరావు, కె.గంగవరం తహశీల్దార్ బండి మత్యుంజయరావు, రైతులు, ఆయా గ్రామ ప్రజలు హాజరయ్యారు.

కూలిన విద్యుత్ టవర్.. దెబ్బతిన్న పంటలు

కె.గంగవరం : మండలంలోని సుందరపల్లి వద్ద విద్యుత్ టవర్ కూలిపోయింది. నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు, ఈదురు గాలులకు అమలాపురం వైపు వెళ్లే భారీ టవర్ కూలిపోవడంతో విద్యుత్ శాఖ అధికారులు మరమ్మతు పనులు చేపట్టారు. దీనికోసం విద్యుత్ శాఖ సిబ్బంది కూలీలు పంట పొలాలను తొక్కి ధ్వంసం చేశారని, ఒకవైపు వర్షాలు గాలులతో నష్టపోయిన దాళ్వా పంట రైతులు మిగిలిన పంటను విద్యుత్ శాఖ సిబ్బంది తొక్కి పాడు చేశారని వెంటనే రైతులకు నష్టపరిహారం చెల్లించాలని మంత్రి సుభాష్ కు విజ్ఞప్తి చేశారు. పంట నష్టం చెల్లించాలని కోరుతూ వారు మంత్రి సుభాష్ పంట పొలాల్లో సందర్శించాలని విజ్ఞప్తి చేశారు. రైతులకు న్యాయం చేస్తామని ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు.

నేరాలు ఘోరాలు

అంబేద్కర్ విగ్రహాన్ని అవమానపర్చిన వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి - శంఖవరం

రెండు రోజుల క్రితం శంఖవరంలో అంబేద్కర్ విగ్రహానికి చెప్పులు దండ వేసి అవమానపర్చిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ హరిబాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించిన నిందితుడిని 48 గంటలు తిరగకుండానే అరెస్టు చేసినట్లు చెప్పారు. గ్రామంలో నెలకున్న ఉద్రిక్త పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ఎసిపి జి.బిందుమాధవ్ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, నిందితుడిని అరెస్టు చేసేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని సిసి ఫుటేజీల ఆధారం చేసుకుని విచారణ చేసినట్లు తెలిపారు. శంఖవరం గ్రామానికి చెందిన యువకుడు పడాల వాసు ఈ నెల 14వ తేదీ రాత్రి సమయంలో అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించే రీతిలో చెప్పుల దండ వేసినట్లు గుర్తించి అరెస్టు చేయడమైనది. వ్యక్తిగత కక్షతో ఈ ఘటనకు పాల్పడినట్లు, గత నెలలో జరిగిన ఒక సంఘటనను ఆధారంగా చేసుకుని ఈ ఘటనకు పాల్పడినట్లు నిందితుడు విచారణలో వెల్లడించినట్లు తెలిపారు. ఈ కేసులో ముద్దాయికి కఠిన శిక్ష పడేలా మరిన్ని సాంకేతిక ఆధారాలతో లోతైన దర్యాప్తు సాగుతుందన్నారు. శంఖవరంలో శాంతి కమిటీని ఏర్పాటు చేస్తామని, పోలీస్ పికెట్ కొనసాగుతుందన్నారు. ప్రజలంతా శాంతియుతంగా ఉండి, ప్రజాశాంతికి, శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా సంయమనం పాటించాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో ఎఎన్ఎంకు గాయాలు

ప్రజాశక్తి - కాజులూరు

బైపాస్ రోడ్డులో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పిఠాపురంలో పనిచేస్తున్న ఎఎన్ఎం ఎలిపే వెంకటరత్నం తీవ్రంగా గాయపడ్డారు. విధులు ముగించుకుని ఇంటికి వెళుతున్న సమయంలో 216 జాతీయ రహదారిపై ఈ ప్రమాదం జరిగింది. తీవ్ర గాయాలైన ఆమెను 108లో కాకినాడలోని ఓ ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

లారీ డ్రైవర్‌కు జైలు శిక్ష, జరిమానా

ప్రజాశక్తి - సామర్లకోట

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మహిళల మృతికి కారణమైన లారీ డ్రైవర్‌కి జైలు శిక్ష జరిమానా విధిస్తూ కాకినాడ 5వ కోర్టు న్యాయమూర్తి షేక్ షరీన్ గురువారం తీర్పు చెప్పారు. సామర్లకోట పోలీసుల సమాచారం ప్రకారం.. 2022 నవంబర్ 10వ తేదీన వేట్లపాలెం గ్రామానికి చెందిన చెందిన ఇద్దరు మహిళలు నడిచి వెళుతుండగా పెద్ద బ్రహ్మదేవం డ్రైవ్ గేటు వద్ద అనపర్తి జిల్లా గుట్టివాడ గ్రామానికి చెందిన అద్దం భాస్కరరావు తన లారీని వేగంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ఇద్దరు మహిళలు మృతి చెందారు. దీనిపై ఎస్ఐ సునీత కేసు నమోదు చేశారు. విచారణ అనంతరం గురువారం న్యాయమూర్తి షేక్ షరీన్ ముద్దాయికి 6 నెలలు జైలు శిక్ష, రూ.5500 జరిమానా విధించారని తెలిపారు.

ఫోటో స్టూడియోలో చోరీ

ప్రజాశక్తి -దేవరపల్లి

దేవరపల్లిలోని ఆర్‌కె డిజిటల్ ఫోటో స్టూడియోలో చోరీ జరిగినట్లు స్టూడియో యజమాని కురేటి రామకృష్ణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. గురువారం ఉదయం స్టూడియోకు వచ్చి చూడగా షాప్ షట్టర్ తాళాలు గుర్తు తెలియని వ్యక్తులు బద్దలు కొట్టి, స్టూడియోలో విలువైన పరికరాలు అపహరించినట్లు తెలిపారు. విలువైన మూడు కెమెరాలు, ఒక ల్యాప్‌టాప్, రెండు హార్డ్ డిస్క్‌లను అపహరించారని, వీటి విలువ సుమారు రూ.1,80,000 ఉంటుందని రామకృష్ణ తెలిపారు. ఆయన ఇచ్చిన ఫిర్యాదుపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వి.సుబ్రహ్మణ్యం తెలిపారు.

సారా విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

ఎక్సైజ్ సూపరింటెండెంట్ జి. అమర్ బాబు తన బందంతో కలిసి గురువారం మండలంలో ఎక్సైజ్ దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో కామనగరువు గ్రామంలో కామన రామకృష్ణ వద్ద నాటు సారా అమ్మకాలు నిర్వహిస్తున్నందున అతనిని ఎక్సైజ్ అధికారులు అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి సారా స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. నిందితుడిని రిమాండ్ కు తరలించారు. అలాగే యానాం లిక్కర్ అమ్మకాలు నిర్వహించే పాత నిందితుడు విలస గ్రామానికి చెందిన రాజేష్ ని అయినవిల్లి మండలం ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ వారి ఎదుట హాజరు పరచగా 129 బిఎన్ఎస్ఎస్ యాక్ట్ ప్రకారం బైండ్ ఓవర్ చేసినట్లుగా అమలాపురం ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఎస్ఐ వివివి.సత్యనారాయణ తెలిపారు.

జగ్గిరెడ్డికి వైసిపి నాయకుల అభినందన

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

జిల్లాకు వైసిపి అధ్యక్షుడిగా మాజీ ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా జిల్లా వైసిపి అధ్యక్షుడు జగ్గిరెడ్డికి డాక్టర్ వైఎస్సార్ హార్టికల్చర్ బోర్డు సభ్యులు వైసిపి రైతు విభాగం జిల్లా అధ్యక్షులు నంగవరం సర్పంచ్ జిన్నూరి వెంకటేశ్వరరావు, జిల్లా వైసిపి మహిళా అధ్యక్షురాలు ఎంపిటిసి సభ్యురాలు వంగా గిరిజ కుమారి, వైసిపి నాయకులు అభినందనలు తెలిపారు.గురువారం గోపాలపురంలోని జగ్గిరెడ్డి స్వగృహంలో జగ్గిరెడ్డికి వారు దుశ్శాలువాలు కప్పి పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. జగ్గిరెడ్డిని అభినందించిన వారిలో నంగవరం మాజీ సర్పంచ్ శీలం సూరిబాబు, వైసిపి నాయకులు యాళ్ళ చిన్న,ఆకుల అర్జునరావు తదితరులు ఉన్నారు. **రావులపాలెం :** నూతనంగా వైసిపి జిల్లా అధ్యక్షునిగా నియమితులైన చిర్ల జగ్గిరెడ్డిని ఎంఎల్‌సి కుడుపూడి సూర్యనారాయణ, ముమ్మిడివరం నియోజకవర్గ ఇంచార్జ్ పొన్నాడ సతీష్ మర్యాద పూర్వకంగా కలిసారు. గురువారం మాజీ ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి స్వగృహం గోపాలపురం లో ఎంఎల్‌సి మర్యాద పూర్వకంగా కలిసి అభినందించారు. అలాగే మండపేట మున్సిపల్ ఛైర్మన్ పతివాడ నూక దుర్గారాణి, జిల్లాలోపలువురు జడ్‌పిటిసి సభ్యులు, ముఖ్య నాయకులు చిర్ల జగ్గిరెడ్డిని సత్కరించారు.

పథకాల అమలులో ప్రభుత్వం విఫలం

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

ప్రస్తుత కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల అమలులో విఫలమైందని అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ పినిపే శ్రీకాంత్ విమర్శించారు. అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి సమన్వయకర్తగా బాధ్యతలు చేపట్టిన తరువాత డాక్టర్ శ్రీకాంత్ గురువారం తొలిసారి నియోజకవర్గ పర్యటన చేపట్టారు. అందులో భాగంగా వైసిపి మండల అధ్యక్షుడు బద్రి బాబ్జి అధ్యక్షతన ఎన్.కొత్తపల్లి పంచాయతీ నల్లా వారిపేటలో పార్టీ శ్రేణులతో పార్టీ కార్యకలాపాలకు డాక్టర్ శ్రీకాంత్ శ్రీకారం చుట్టారు .తొలుత రామాలయంలో పూజలు చేసిన డాక్టర్ శ్రీకాంత్ అనంతరం ఆ గ్రామ ప్రజలను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం శ్రీకాంత్ మాట్లాడుతూ పార్టీ అధినేత మాజీ సిఎం వైఎస్.జగన్ ఆదేశాల మేరకు పార్టీ కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తామన్నారు. గత వైసిపి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రస్తుత ప్రభుత్వం హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు ఏవీ అమలు చేయకుండా తమను మోసం చేశారన్న విషయాన్ని ప్రజలు గ్రహించారని కూటమి ప్రభుత్వంకు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని డాక్టర్ శ్రీకాంత్ అన్నారు. కార్యక్రమంలో అమలాపురం మున్సిపల్ ఛైర్మన్ రెడ్డి సత్య నాగేంద్రమణి, వైసిపి రాష్ట్ర కార్యదర్శులు దంగేటి రాంబాబు, బొడ్డు బుజ్జి, జిల్లా వైసిపి మహిళా అధ్యక్షురాలు వంగా గిరిజ కుమారి, జడ్‌పిటిసి సభ్యులు గెడ్డం సంపదరావు, పందిరి శ్రీహరి, కొనుకు గౌతమి, సర్పంచ్, ఎంపిటిసి ల సమాఖ్య మండల అధ్యక్షులు కడిమి చిన్నవరాజు తదితరులు పాల్గొన్నారు.

మనో వికాస కేంద్రానికి నిత్యావసరాల వితరణ

ప్రజాశక్తి - అమలాపురం

స్థానిక హరివికాస కేంద్రంలో అమలాపురం ఎల్ఐసి ఎస్‌సి, ఎస్‌టి ఎంప్లాయీస్ అసోసియేషన్ ఉద్యోగులు నిత్యావసరాలు అందజేశారు. అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా గురువారం స్థానిక డాక్టర్ చిరంజీవి రాజు తోటలో ఉన హరి మనో వికాస కేంద్రానికి రూ.8000 విలువ గల నిత్యావసాలను అమలాపురం ఎల్ఐసి ఎస్‌సి, ఎస్‌టి ఎంప్లాయీస్ అసోసియేషన్ ఉద్యోగులు అందజేశారు. కార్యక్రమంలో ఆఫీసర్స్ మడికి శ్రీరాములు, కె.చక్రవర్తి, వి.ప్రసన్న కుమార్, కె.క్రీస్తు రాజు, కె.మనోజ్ కుమార్, ఆర్. శ్రీనివాస్ నాయక్ ఉద్యోగులు రేవు శామ్యూల్, గోసంగి సత్యనారాయణ, యస్.ఏసుదాసు, సబ్ స్టాఫ్ కడిమి సురేష్, ఉందుర్తి శ్రీనివాస్, గంటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

శతాధిక వృద్ధురాలి మృతి

ప్రజాశక్తి - మామిడికుదురు

మామిడికుదురుకు చెందిన శతాధిక వృద్ధురాలు బోయి సీతమ్మ(102) గురువారం మృతి చెందింది. ఆమెకు ఇద్దరు కుమారులు, ఐదుగురు కుమార్తెలు ఉన్నారు. ఆమె రెండవ కుమారుడు బోయి రాంబాబు సీనియర్ జర్నలిస్టుగా కొనసాగుతున్నారు. 23 మంది మనమలు మనమరాండ్రులు, 37 మంది ముని మనుమలు, 7గురు యని మనుమలు ఉన్నారు. ఆమె మృతికి మామిడికుదురు జర్నలిస్టులు సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి తెలిపారు.

మిర్చి యార్డులో రైతుల ఇబ్బందులు

ప్రజాశక్తి - మండపేట

రాష్ట్రంలో మిర్చి రైతు పరిస్థితి దయనీయంగా వుందని ఎపి రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఛైర్మెన్ కామన ప్రభాకరరావు పేర్కొన్నారు. మండపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విధానం వల్ల రైతులు నష్టపోతున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా మిర్చి రైతు నడ్డి విరిచారని మండి పడ్డారు. కనీస మద్దతు ధర లేక పోగా అసలు పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని పేర్కొన్నారు. ముఖ్యంగా గుంటూరు మిర్చి యార్డులో రైతులు విపరీతమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అక్కడి రైతులు ఆందోళన చేస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు వారిని పిలిచి మద్దతు ధర కు కొనేలా ఆదేశాలు ఇచ్చారన్నారు. రెండు నెలలు అవుతోందని దీనిపై ఇప్పటికీ ఎలాంటి చర్యలు లేవని విమర్శించారు. ప్రభుత్వం మద్దతు ధర కు వెంటనే కొననాలని లేని పక్షంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో రైతు పక్షాన ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు..

బాధితునికి మంత్రి సుభాష్ సాయం

ప్రజాశక్తి - రామచంద్రపురం

నియోజవర్గం లోని ఆదివారపుపేట గ్రామానికి చెందిన ములకల సోమేశ్వర పశుపతి కి గురువారం మంత్రి వాసంశెట్టి సుభాష్ రూ.20 వేల సాయం చేశారు. పేద కుటుంబానికి చెందిన పశుపతి కాలికి తీవ్ర గాయాలు అవడంతో నడవలేని స్థితిలో మంచానికే పరిమితమయ్యారు. బాధితుని పరిస్థితిని స్థానిక కూటమి నాయకులు మంత్రి దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన మంత్రి తక్షణ సాయంగా రూ.20 వేల చెక్కు ను ఆర్థిక సహాయంగా అందించారు.

పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే

ప్రజాశక్తి - ఆలమూరు

కొత్తూరు ఎంపిపి పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే గురువారం ఘనంగా నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఎంఇఒ బి.అప్పాజీ పాల్గొన్నారు. అలాగే వార్షిక పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్స్ బహుకరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.వి.వి.రమణ, ఉపాధ్యాయురాలు కె.సుజాత పాల్గొన్నారు.

పినిపే సత్యనారాయణకు మహానంది పురస్కారం

ప్రజాశక్తి - అమలాపురం



పురస్కార గ్రహీత పినిపే

ఎఎన్ఎస్-24 టివి విశాఖపట్నం వారు శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది సందర్భంగా వివిధ రంగాలలో నిష్ణాతులైన వారికి జాతీయ పురస్కారాలు ప్రకటించారు.ఈ సందర్భంగా వివిధ రంగాలకు చెందిన ప్రముఖులకు మహానంది పురస్కారాలు ప్రకటించారు. ఉ భయ తెలుగు రాష్ట్రాల్లో 'ధిక్కార ఖడ్గం' కవితా సంపుటి ద్వారా ప్రాచుర్యం పొందిన అమలాపురానికి చెందిన పినిపే సత్యనారాయణకు 'సాహిత్య రంగం" లో మహానంది పురస్కారం లభించింది. సత్యనారాయణ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా,అంబాజీపేట మండలం, తొండవరం ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా(తెలుగు) పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా పినిపే సత్యనారాయణ మాట్లాడుతూ, సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై స్పందించడం కవిత రూపంలో నా భావాన్ని వ్యక్తీకరించడం సమాజ శ్రేయస్సు కోసమేనని అన్నారు. ఈ పురస్కారం నాపై సమాజం పట్ల భాధ్యత మరింత పెంచిందన్నారు.

అగ్ని ప్రమాద కుటుంబాలకు సాయం

ప్రజాశక్తి - మామిడికుదురు

అగ్ని ప్రమాద బాధిత కుటంబానికి రెడ్‌క్రాస్ సభ్యులు నిత్యావసరాలు గురువారం అందజేశారు. గోగున్నమఠం నల్లివారి మెరకలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదం లో సర్వం కోల్పోయిన ఉప్పటి సుభద్ర, చంద్రపు సత్యవతి కుటుంబాలు సర్వం కోల్పోయారు. బాధిత కుటుంబాలకు జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఛైర్మన్ కోరుకొండ సత్యనారాయణ (ఢిల్లీ నారాయణ) రాజోలు, గన్నవరం నియోజకవర్గం రెడ్ క్రాస్ కార్యక్రమాల సమన్వయకర్త జంపన బుజ్జి రాజు చేతుల మీదుగా గురువారం టార్పాలిన్, వంట సామగ్రి, రగ్గు, బియ్యం, కూరగాయలు, చీరలు అందించారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి బోనం రాజు ,రెడ్ క్రాస్ సభ్యులు మధు రాజు, ఆకారం మాస్టారు, నాయకులు భూపతిరాజు సత్తిబాబు రాజు, భూపతి రాజు సాయిబాబు రాజు, సర్పంచ్ అల్లు విజయలక్ష్మి సురేష్ బాబు, వైస్ ఎంపిపి భూపతి రాజు లక్ష్మి, విఆర్‌ఒ ఎంఎస్‌వి.సత్యనారాయణ పాల్గొన్నారు.

టాలెంట్ టెస్ట్‌లో కాంతి భారతి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - రామచంద్రపురం

గోదావరి ఒలింపియాడ్ రాజమహేంద్రవరం వారు గత ఏడాది డిసెంబర్ 23న మ్యాథ్స్, సైన్స్ టాలెంట్ టెస్ట్ పరీక్ష నిర్వహించారు. ఈ టెస్ట్‌లో కాంతి భారతి విద్యాసంస్థల విద్యార్థులు ఆంద్రోతు సౌజన్య స్టేట్ 9వ ర్యాంక్‌ను, జిల్లా సెకండ్ ర్యాంక్ వాకాడ కార్తీక్ శ్రీ సూర్య, మగాపు సత్య రాజ్ సాధించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గురువారం కాంతిభారతి విద్యాసంస్థల కరస్పాండెంట్ అండ్. డైరెక్టర్ డి.సత్యవాణి, ఉపాధ్యాయులు చేతులమీదుగా నగదు, సర్టిఫికెట్లను అందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువులోనే కాదు ఆటపాటలు, ఇలాంటి టాలెంట్ టెస్ట్ పోటీలలో పాల్గొని తమ ప్రతిభ ను పెంచుకోవాలని సూచించారు.

స్పైరల్ బైండింగ్ యంత్రం బహూకరణ

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

స్థానిక దేవి సెంటర్ వద్దనున్న భవిత కేంద్రానికి గురువారం తోరాటి శ్రీనివాస్ సౌజన్యంతో స్పైరల్ బైండింగ్ యంత్రం బహుకరించారు. అంగర గ్రామానికి చెందిన తోరాటి శ్రీనివాస్ తల్లిదండ్రులు సోదరుడు కలిసి దీనిని భవిత కేంద్రంలో అందజేశారు. కార్యక్రమంలో తోరాటి కనక రామకృష్ణ, వెంకటలక్ష్మి, తోరాటి రాము, పిల్లా బసవరాజు తదితరులు, పాల్గొన్నారు.

ఎంఆర్‌పిఎస్ నాయకుడు ఆకుమర్తి వర్ధంతి

ప్రజాశక్తి - మామిడికుదురు

మంద కృష్ణ మాదిగ తో కలిసి ఉద్యమించిన సీనియర్ నాయకుడు ఆకుమర్తి సూర్యనారాయణ 8వ వర్ధంతి గురువారం మామిడికుదురు బస్టాండ్ కూడలిలో ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి నాయకులు, కార్యకర్తలు కుటుంబసభ్యులు సమక్షంలో నిర్వహించారు.ముఖ్య అతిధిగా ఎం ఎస్ పి జిల్లా అధికారప్రతినిధి నూటికుర్తి సత్యనారాయణ పాల్గొని ఆకుమర్తి చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. మండల ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు ముసూడి నాగ ప్రభాకర్ అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమం లో ఆకుమర్తి ఆశీర్వాదం, చుట్టుగుల్ల నీలకటం, చుట్టుగుల్ల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

నెలాఖరునాటికి ఇకెవైసి నమోదు తప్పనిసరి

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లాలోని ప్రతి రేషన్ కార్డుదారుడు ఇ-కెవైసి నమోదు ఈ నెలాఖరునాటికి తప్పనిస రిగా చేసుకోవాలని జిల్లా పౌర సరఫరాల అధికారి అడపా ఉదయభాస్కర్ గురువారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ప్రతి తెల్ల రేషన్ కార్డుదారుడు తమకు వచ్చే బియ్యం పంపిణీ ఆగిపోకుండా ఉండాలంటే రేషన్ కార్డు ఇకెవైసి ఈ నెలాఖరు లోగా తప్పని సరిగా చేయించుకోవాలని ఆయన స్పష్టం చేశారు.

ఉచిత కుట్టు శిక్షణా కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - మామిడికుదురు

పాశర్లపూడి సత్రం లో సర్పంచ్ కొనుకు ప్రేమ జ్యోతి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని గురువారం ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ మహిళల జీవనోపాధి మెరుగు పరిచేందుకు కూటమి ప్రభుత్వము స్వయం ఉపాధి కల్పిస్తుందని తెలిపారు. కూటమి ప్రభుత్వము ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు స్వయం ఉపాధి పథకాలు అమలు చేస్తున్నామన్నారు ఈ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికముగా బలోపేతం కావాలని సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా జనసేన ఉపాధ్యక్షుడు శిరిగినీడి వెంకటేశ్వరరావు, ఎంపీపీ కుసుమ వనజ కుమారి, ఉప సర్పంచ్ తుండూరి బుజ్జి, మాజీ సర్పంచ్ కొనుకు నాగరాజు తదితరులు పాల్గొన్నారు

అధికారులతో డిఎల్‌పిఒ సమీక్ష

ప్రజాశక్తి - రావులపాలెం

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో డిఎల్‌పిఒ ఐ.రాజు పంచాయతీ కార్యదర్శులకు గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా డిఎల్‌పిఒ మాట్లాడుతూ ప్రతీ పంచాయతీ కార్యదర్శి ఇంటి పన్ను వంద శాతం పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి గంగుల కృష్ణ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పంట కోత ప్రయోగాలు

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

ఎండలంలోని టేకి, కోరుమిల్లి,వడ్లమూరు, మాచర, గ్రామాల్లో గురువారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పంటకోత ప్రయోగాలు నిర్వహించారు. కార్యక్రమంలో రామచంద్రపురం డివిజన్ స్థాయి అర్థగణాంక శాఖ అధికారిణి సిహెచ్.నారాయణమ్మ, వ్యవసాయ అధికారిణి కెవిఎన్.రమేష్ కుమార్ ఎఎస్‌ఒ సివివి.సత్యనారాయణ, గ్రామ వ్యవసాయ సహాయకులు జి హరిబాబు, విఆర్‌ఎ గంగరాజు, దాకి ఏసు, వడ్లమూరి సూరిబాబు,రైతులు పాల్గొన్నారు.

ఘనంగా కౌన్సిలర్ సతీష్‌కుమార్ పుట్టినరోజు

ప్రజాశక్తి - ముమ్మిడివరం


కేక్ కట్ చేస్తున్న సతీష్‌కుమార్

నగర పంచాయతీ సోమదేవరపాలెం తొమ్మిదవ వార్డు కౌన్సిలర్ అడబాల సతీష్ కుమార్ పుట్టినరోజు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక నగర పంచాయతీ పరిధిలోని బల్లగేటు సెంటర్లో ఉన్న అన్న క్యాంటీన్లో కూటమి నాయకుల ఏర్పాటు చేసిన భారీ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పేదలకు ఉచితంగా అన్నదానం ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన స్వగృహంలో జరిగిన వేడుకల్లో అమలాపురం ఎంపీ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ముమ్మిడివరం ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు ఫోన్లో శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో చెల్లి అశోక్, గొల్లకోటి దొరబాబు, ములపర్తి బాలకృష్ణ, మున్సిపల్ ఛైర్మన్ కమిడి ప్రవీణ్ కుమార్, దొమ్మేటి రమణ కుమార్, గొల్లపల్లి గోపి, చిక్కాల అంజిబాబు, శ్రీను రాజు, మెండి కమల,పెదపూడి రుక్మిణి, కుడిపూడి మల్లేశ్వరి ,ముమ్మిడివరపు వరలక్ష్మి లతోపాటు పలువురు పాల్గొన్నారు.

ప్రకటన

నా క్లయింటు మండపేట, వల్లూరివారి వీధి, డో.నెం.18-5-7రు కాపురస్తులు బోనగిరి వెంకట రమణ గారి కుమారుడు **బోనగిరి శ్రీనివాస రామారావు** గారి సంజాయిషీపై యావన్మందికీ తెలియజేయునది ఏమనగా,

ఒరిజినల్‌గా నా క్లయింటు తండ్రిగారున్ను మరియు నా క్లయింటు తండ్రిగారి పెదనాన్న గారున్నూ కలిసికుటుంబ ఆస్తులను విభజించుకొని ది.04-10-1953 సంగరం తేదీన పారీఖత్తు దస్తావేజు నెం2112/1953న రిజిస్ట్రరీ చేయించుకొనియున్నారు. సదరు పారీఖత్తు దస్తావేజు రీత్యా నా క్లయింటుకు రాబడిన బి-షెడ్యూలు వాటాగా రాబడిన మండపేట గ్రామంలో గల 304.04 చ॥గ॥లు అందలి పెంకుటి మేడభవంతి మరియు మరికొంత భూములు ఇవియే గాక నా క్లయింటు నాన్నగారు వారి స్వార్జి ద్రవ్యంతో ది.18-10-2001 దస్తావేజు నెం.2043/2001న చెన్న నాగవేణి గారి వద్ద నుండి క్రియం పొందిన మండపేట గ్రామం తాలూకు 139.2 చ॥గ॥ల స్థలము అందలి డో.నెం.30-1-39రు గల డాబా యిల్లు సదరు రెండు డాక్యుమెంట్లు రీత్యా దఖలుపడి అనుభవిస్తూ ఉండగా, దర్మిలా నా క్లయింటు నాన్నగారు బోనగిరి వెంకట రమణ గారు 2002 సం॥లోను మరియు నా క్లయింటు తల్లిగారు అయిన లక్ష్మీకాంతం గారు ది.25-04-2014 సం॥రం తేదీన మరణించియున్నారు. వారి మరణాలను ధృవీకరిస్తూ మండపేట మున్సిపాలిటీ వారు Death Certificates లను జారీచేసియున్నారు. వారి మరణానంతరం నా క్లయింటు బోనగిరి శ్రీనివాస రామారావు సోదరీమణులు యలమర్తి మణి, కందుల ధనలక్ష్మి & కోదాటి అన్నపూర్ణ గార్లకు హిందూ వారసత్వ రీత్యా ఒక్కొక్కరికి 1/4 వంతు వావటా దఖలుపడినవి.

దర్మిలా నా క్లయింటు సోదరీమణులు ముగ్గురున్నూ ది.15-12-2018 తేదీన దస్తావేజు నెం.49/2019 రీత్యా వారి యొక్క 3/4 వంతు వాటాను వదులుకుంటూ ఒక హక్కు విడుదల దస్తావేజు నా క్లయింటు పేర్న వ్రాసియున్నారు. సదరు రీత్యా నా క్లయింటు శ్రీనివాస రామారావు గార్కి 304.04 + 139.2 చ॥గ॥లు వెరశి మొత్తం 443.6 చ॥గ॥లు దఖలుపడి సర్వ హక్కులతోను అనుభవించుచున్నారు. నా క్లయింటు తల్లి దండ్రులు మరణించిన సమయంలో వారి యొక్క కుటుంబ సభ్యుల సర్టిఫికెట్‌ను ఆధారిటీ వారి వద్ద నుండి తీసుకొని యుండలేదు. కావున పైన తెలిపిన వారసులము మేమే, మేము తప్ప ఇతరులు ఎవ్వరూలేరు అని చెబుతూ నా క్లయింటు సదరు ఆస్తిపై బ్యాంకులో లోను తీసుకొనదలచినారు. కావునసదరు ఆస్తిపై ఎటువంటి అభ్యంతరము, తనఖాలు, కోర్టు దావాలు వగైరా వున్న యెడల ఈరోజు లగాయతు 7 రోజుల గడువులోగా వ్రాతపూర్వకంగా మరియు Documentary Proofతో మాకు తెలియపరచవలెను. లేనియెడల సదురు ఆస్తిని నిర్వివాద, నిష్పేచీ ఆస్తిగా భావించి తర్వాత జరగబోవు వాటితో నా క్లయింటుకు ఎటువంటి సంబంధం వుండదని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

కాకినాడ
ది.17-04-2025

వేగుళ్ళ వెంకటరమణమూర్తి
అడ్వకేట్, డో.నెం.9-4-4, గాంధీనగర్,
కాకినాడ, సెల్: 9866033899

గ్రామపంచాయతీ కార్యాలయము, అల్లవరం

టెండరు నోటీసు

రి.క. నెం. /2025 — తేది. 15-04-2025

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అల్లవరం మండలం పరిధిలోని అల్లవరం గ్రామపంచాయతీకి 2025-2026 సం॥నకు అవసరమైన ఈక్రింది అయిటములు సరఫరా నిమిత్తం మరియు గ్రామపంచాయతీ ఏరియాలో ఈ క్రింది చూపబడిన పనులు చేయుటకు అల్లవరం గ్రామపంచాయతీ కార్యాలయంలో ది. 21-04-2025వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥ల నుండి మధ్యాహ్నం 1.00 గం॥ వరకు టెండర్లు స్వీకరించి అదేరోజు మధ్యాహ్నం 02.00 గం॥లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. కావున ఆసక్తి గల టెండరుదారులు ఈ దిగువ తెలిపిన ధరావతు సొమ్ము చెల్లించి రశీదు టెండరునకు జతపరచి టెండర్లు దాఖలు చేసుకొనవలెను. టెండరు షరతులు తదితర విషయములు గ్రామపంచాయతీ కార్యాలయము పనిచేయు వేళలలో అడిగి తెలుసుకోవలెను. టెండర్లు ఆమోదించుటకు, తిరస్కరించుటకు, ఏ కారణమూ చూపకయే టెండర్లు వాయిదా వేయుటకును, రద్దు చేయుటకును పంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు.

వ.నెం.	వస్తు వివరములు	టెండరు ధరావత్తు
1	2025-2026 సంవత్సరమునకు గాను ముగ్గు, బ్లీచింగు, ఫినాయిలు, సోడియం హైపోక్లోరైడ్ లిక్విడ్ సప్లయి చేయుటకు మరియు ఇతర ప్రజారోగ్య సామాన్లు	రూ. 200.00లు
2	2025-2026 సంవత్సరమునకు గాను స్టేషనరీ సామాన్లు సప్లయి చేయుటకు	రూ. 200.00లు
3	2025-2026 సంవత్సరమునకు గాను మంచినీటి సరఫరాకు సంబంధించి విడిభాగములు సప్లయి చేయుటకు	రూ. 100.00లు
4	2025-2026 సంవత్సరమునకు గాను బుక్స్ మరియు ఫారములు సామాన్లు సప్లయి చేయుటకు	రూ. 100.00లు

గమనిక: *1. టెండర్లు ఏ కారణము చేతనైన రద్దు చేయుటకు గాని, వాయిదా వేయుటకు గాని పంచాయతీ కార్యదర్శి వారికి అధికారము కలదు.*

సం/- **బి.బాల వేణి**
సర్పంచ్, గ్రామపంచాయితీ
అల్లవరం, అల్లవరం మండలం
డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

సం/- **ఎస్.రాజమోహన్**
పంచాయితీ కార్యదర్శి, గ్రామపంచాయితీ
అల్లవరం అల్లవరం మండలం
డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

IN THE COURT OF THE HON'BLE V ADDL.JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT :: HYDERABAD.
OS.NO. 4443 of 2023

Between:
Dandu Nagamani ...Plaintiff
AND
Dandu Satyavathy ...Defandant

Smt.Dandu Satyavathy W/o. Late.Dandu Ramalinga Raju Aged about 58 years, Occ: Household, R/o. Bendamurlanka Village, Allavaram Mandal, Konaseema-Ambedkar District, Andhra Pradesh-533210.

The above named plaintiff filed above suit against you, you are hereby summoned to appear before the Honerable Court in the above mentioned suit on **08-05-2025** at **10:30** AM with out fail, failing which the matter will be heard exparte.

BY ORDER OF THE HON'BLE COURT
JAYAPRAKASH KOPPULAPALLI
ADVOCATE
Counsel for the Plaintiff
Office at H.No. 1-8-445, Opp.Lotus Coffee Works, Street No-10, Chikkadpally, Hyderabad, Telangana- 500 020
Cell : 9848920589

పత్రికా ప్రకటన

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
H.M.O.P.No.9/2-25

బిట్వీన్:
తాడిపర్తి రేణుకారాణి, భర్త: నాగమోహన్, ఇందిరానగర్, డో.నెం.5-68-40/5, మామిడివారితోట, తాడేపల్లిగూడెం-5334101. ...పిటీషనర్

మరియు

తాడిపర్తి నాగమోహన్, తండ్రి: తాడిపర్తి సత్యనారాయణ, డో.నెం.5-199, R/o. రాఘవేంద్ర నగర్, బొమ్మూరు, ఇండస్ట్రియల్ ఎస్టేట్, రాజమండ్రి రూరల్ మండలం, తూర్పుగోదావరి జిల్లా-533125, ఎ.పి. ...రెస్పాండెంట్

పై నెంబరు గ్రంధములో పిటీషనరు గారు శ్రీ కోర్టు వారి ఎదుట హజరుకావాలని పలుమార్లు కోర్టు వారి ద్వారా నోటీసు పంపినప్పటికీ మీరు కోర్టు నోటీసులు తీసుకొనకుండా కాలయాపన చేయు చున్నారనినిన కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.22-04-2025వ తేదీ మంగళవారం నాటికి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥10:30 ని॥ల లగాయితు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారా గాని హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను.** లేని ఎడల పై పిటీషను మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

ఎం.గోపాలరావు
పిటీషరు తరుపు న్యాయవాది, తాడేపల్లిగూడెం.
తాడేపల్లిగూడెం,
17-4-25. సెల్: 9490648497

DATE OF BIRTH CHANGE

I, **Guntu Satyanarayana, S/o Nageswararao,** Residening at 2-72, Ambedkar Veedhi, Thimmarajupalem, Nidadavole Mandal, East Godavari Dist., A.P Do hereby inform to the Public that **my Date of birth is wrongly mentioned in my passport No. L9290292 as 10-04-1987. My original Date of Birth is 16-02-1987.** So Please conseder my Orignal Date of Birth is **16-02-1987.**

మహారాజశ్రీ కాకినాడ 3వ అడిషనల్ జిల్లా జడ్జి వారి కోర్టులో
A.S. 156/2024

Between:
శొంఠెణం అమ్మాజీ, వగైరా **-అప్పిలెంట్లు**
AND
శొంఠెణం నాగమణి, W/o. చెల్లయ్యాచార్యులు, డోరు నెం. 1-199, అచ్చంపేట, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ జిల్లా. **-3వ రెస్పాండెంటు**

కాకినాడ 7వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు ఫయిలు O.S. 696/2019 దావా తీర్పు పయిన అప్పిలెంట్లు దాఖలు చేసిన పై నెంబరు అప్పీలులో పైన తెలిపిన 3వ రెస్పాండెంటుకు ఎన్ని పర్యాయములు అప్పీలు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున సదరు 3వ రెస్పాండెంటు పై కోర్టు వారి ఎదుట **ది. 23-4-2025వ సం॥రం తేదీని పగలు గం॥ 10.30 ని॥లకు** హాజరయి ఆక్షేపణలు ఉన్న ఎడల తెలియపర్చుకోవలెను. లేని యెడల మీ పరోక్షముమందు తీర్మానించబడునని యింధు మూలంగా తెలియపర్చడమయినది.

కాకినాడ **అల్తాఫ్ మహమ్మద్**
12-4-2025 అప్పిలెంట్లు తరపు అడ్వకేటు

In the Court of the II Additional Senior Civil Judge, Kakinada
E.P. No. 64/2024 in **O.S. No. 98/2020**

Between:
Kumpatla Swarna Kumari and Others ***...DHrs/ Plaintiffs***
AND
Palivela Sarajayamani & Others ***...JDrs/ Defendants***

To:
JDr-6: Vemagiri Prakasarao, S/o. (late) Peda Devanandam, Christian, D.No. 4-602, Markandeyapuram, Anaparthi, Anaparthi Mandal.

పై నెంబరు అమలు గ్రంధములో 6వ JDr అయిన మీకు శ్రీ కోర్టు వారు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనక ఉద్దేశపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 09-05-2025వ తేదీన** వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆరోజు **ఉదయం 10.30 ని॥లకు** పై శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల పై అమలు గ్రంధము మీ పరోక్షమున తీర్మానించబడునని యిందుమూలముగా మీకు తెలియచేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

డి.సుబ్రహ్మణ్యం
వి.వి.వి.ఎస్.ఎల్.కిరణ్
ఎం.ధనుంజయరావు
అడ్వకేట్స్, కాకినాడ
సెల్: 9849715132

In the Court of the VII Additional Junior Civil Judge at Kakinada
O.S. No. 906/2024

Between:
Pallela Venkata Ramana ***...Plaintiff***
AND
Kundala Nageswara Rao and another ***...Defendants***

To:
Defendants:
D-1: Kundala Nageswara Rao, S/o. Chandra Rao, Business, R/o. D.No. 70-3/3, Gollalapeta, Ramanayya peta, Kakinada - 533005.
D-2: Sukla Rambabu, S/o. (late) Ramu, Business, R/o. D.No. 10-294, E.W.S.-29, APIIC Colony, Ramanayyapeta, Kakinada - 533005.

పై నెంబరు దావాలో 1వ మరియు 2వ ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను మీరు తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 02-05-2025వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

PALLELA VEERA VENKATA SATYANARAYANA
P.MAHALAKSHMI
Advocates, D.No. 2-189
Opp: 3 APSP, Kakinada
Cell: 9866772019

ప్రకటన

మహారాజశ్రీ పాలకొల్లు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
E.A.No.89/2016 in E.P.No.69/2012 in O.S.No.358/2006

బిట్వీన్:
మైలె కిషోర్ బాబు
...పిటీషనర్ /ఆక్షన్ పర్చేసర్
మరియు
1.మైలే బాబు **...డి. హెచ్. ఆర్**
2. గొల్లమందుల సూర్యకాంతమ్మ (డైడ్)
3. గొల్లమందుల వెంకటేశులు
4. గొల్లమందుల పెద్దిరాజు
5. గొల్లమందుల మైఖేశ్వరరావు
6. గొల్లమందుల యాకోబ్‌రాజు
7. కుసుమే విజయ లక్ష్మి
8. జిల్లెల్ల మారతమ్మ
9. ఉన్నమట్ల మణికుమారి **...జె.డి.ఆర్స్**

పై నెంబరు పిటీషన్లో 3,5,6 మరియు 9వ జె.డి.ఆర్స్ ఎన్ని పర్యాయాలు శ్రీ కోర్టు వారు మీకు నోటీసులు పంపించినప్పటికీ మీరు ఉద్దేశపూర్వకంగా నోటీసులు అందుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసు జారీ చేసియున్నారు. పిటీషన్ ది.26-06-2025వ తేదీనకు వాయిదా అయివున్నది. కావున మీరు వ్యక్తిగతంగా గాని లేదా మీ పరోక్షమున ప్లీడరు గారి ద్వారా గాని **ది.26-06-2025వ తేదీ ఉదయం గం॥10:30 ని॥లకు** శ్రీ కోర్టు వారి **ఎదుట హాజరు అయ్యి మీ వాదన దాఖలు చేసుకొనవలెను.** సదరు పిటీషనుకు మీరు హాజరు కాని ఎడల మీ పరోక్షమున పిటీషను గ్రంధము జరుపబడునని తెలియచేయడమైనది.

(By Order)
దిరిశాల ఎన్.వి.హరగోపాల్
B.Com., L.L.B.,
న్యాయవాది, పాలకొల్లు.
ది.16-4-25. సెల్: 9989006916

మహారాజశ్రీ పెద్దాపురం 7వ అడిషనల్ జిల్లా జడ్జి వారి కోర్టులో
G.W.O.P. 27/2025

Between:
కన్నూరి అరుణశ్రీ **-పిటీషనరు**
(In the matter of కన్నూరి రుతిక నాగ తనుశ్రీ, D/o. అరుణశ్రీ, డో.నెం. 1-95, మన్యంవారిపాలెం, జగ్గంపేట మండలం, being minor represented by guardian mother పిటీషనరు కన్నూరి అరుణశ్రీ, W/o. ప్రసాదు)
AND
Nil **-రెస్పాండెంట్లు**

ఈ నెంబరు పిటీషనులో మైనరు తాలూకు షెడ్యూలు దాఖలా ఆస్తిని మైనరు యొక్క చదువు నిమిత్తమున్ను, పోషణ నిమిత్తమున్ను అవసరము కలిగి మైనరు తరపున గార్డియన్ అయిన పిటీషనరు విక్రయించుటకు పర్మిషను యిప్పించమని పై నెంబరు పిటీషను దాఖలు చేసినందున ఎవరికైనా ఆక్షేపణలు ఉన్న యెడల **ది. 08-5-2025వ తేదీని ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టులో హాజరై తెలియపరచుకోవలెను. లేని యెడల ఆక్షేపణలు లేవని పరిగణించబడును.

షెడ్యూలు

యిదివరలో తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, జగ్గంపేట మండలం, జగ్గంపేట సబ్ రిజిస్ట్రీ, మన్యంవారిపాలెం గ్రామపంచాయతీ, మన్యంవారిపాలెం గ్రామం, జిరాయితీ మెర్క భూమి స.నెం. 73/1, పూరా య. 1-49 ట్లులో మధ్య దర్మిలా సబ్ డివిజన్ కాబడిన ఆర్.ఎస్. నెం. 73/1ఎ లో య. 0-47 ట్లులో తూర్పు వైపున య. 0-23 1/2ట్లు లేక 0-094 హెక్టార్లు భూమికి హద్దులు.

తూర్పు: నక్కా సత్యనారాయణ భూమి. **దక్షిణం:** గోమాడ రామలక్ష్మి భూమి. **పడమర:** కన్నూరి మనీషా రామసాయి దుర్గకి గిఫ్టు ఇచ్చిన భూమి. **ఉత్తరం:** కన్నూరి చెల్లయ్యమ్మ గారి భూమి.

సదరు హద్దుల మధ్య భూమి అందుగల సమస్త యీజిమెంటు హక్కులతో సహా.

పిటీషనరు తరపు న్యాయవాదులు
సాదే నరసింహారావు
బి.ఎస్.ఎన్.మూర్తి
పెద్దాపురం అడ్వకేట్స్, రామారావుపేట
12-4-25 పెద్దాపురం, సెల్: 98850 84194

మహారాజశ్రీ పెద్దాపురం 7వ అడిషనల్ జిల్లా జడ్జి వారి కోర్టులో
G.W.O.P. 26/2025

Between:
కన్నూరి ప్రసాదు **-పిటీషనరు**
(In the matter of కన్నూరి మనీషా రామసాయి దుర్గ, D/o. ప్రసాదు, డో.నెం. 1-95, మన్యంవారిపాలెం, జగ్గంపేట మండలం, being minor represented by guardian Father పిటీషనరు కన్నూరి ప్రసాదు)
AND
Nil **-రెస్పాండెంట్లు**

ఈ నెంబరు పిటీషనులో మైనరు తాలూకు షెడ్యూలు దాఖలా ఆస్తిని మైనరు యొక్క చదువు నిమిత్తమున్ను, పోషణ నిమిత్తమున్ను అవసరము కలిగి మైనరు తరపున గార్డియన్ అయిన పిటీషనరు విక్రయించుటకు పర్మిషను యిప్పించమని పై నెంబరు పిటీషను దాఖలు చేసినందున ఎవరికైనా ఆక్షేపణలు ఉన్న యెడల **ది. 08-5-2025వ తేదీని ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టులో హాజరై తెలియపరచుకోవలెను. లేని యెడల ఆక్షేపణలు లేవని పరిగణించబడును.

షెడ్యూలు

యిదివరలో తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, జగ్గంపేట మండలం, జగ్గంపేట సబ్ రిజిస్ట్రీ, మన్యంవారిపాలెం గ్రామపంచాయతీ, మన్యంవారిపాలెం గ్రామం, జిరాయితీ మెర్క భూమి స.నెం. 73/1, పూరా య. 1-49 ట్లులో మధ్య దర్మిలా సబ్ డివిజన్ కాబడిన ఆర్.ఎస్. నెం. 73/1ఎ లో య. 0-47 ట్లులో పడమర వైపున య. 0-23 1/2ట్లు లేక 0-094 హెక్టార్లు భూమికి హద్దులు.

తూర్పు: కన్నూరి రుతిక నాగ తనుశ్రీకి గిఫ్టు యిచ్చిన భూమి. **దక్షిణం:** రొంగల దుర్గమ్మ గారి భూమి. **పడమర:** రోడ్డు. **ఉత్తరం:** కన్నూరి చెల్లయ్యమ్మ గారి భూమి.

సదరు హద్దుల మధ్య భూమి అందుగల సమస్త యీజిమెంటు హక్కులతో సహా.

పిటీషనరు తరపు న్యాయవాదులు
సాదే నరసింహారావు
బి.ఎస్.ఎన్.మూర్తి
పెద్దాపురం అడ్వకేట్స్, రామారావుపేట
12-4-25 పెద్దాపురం, సెల్: 98850 84194